క్లుప్తంగా

6న మహా ప్రదర్శన



మహాప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఐక్య క్రైస్తవ వేదిక సభ్యులు

ఆకివీడు: మణిపూర్ ఘటన మానవత్వాన్ని మంట కల్పిందని, సమాజ శ్రేయస్సును కోరే ప్రతి ఒక్కరూ దీనిని ఖండించాలని ఈ నెల 6న ఐక్య క్రైస్తవ వేదిక పిలుపునిచ్చింది. స్థానిక సీబీసీఎన్‌సీ చర్చి ఆవరణలో ఐక్యవేదిక ప్రతినిధులు మాట్లాడుతూ సభ్యసమాజం తలదించుకునే విధంగా జరిగిన సంఘటన యావత్ దేశ ప్రజల్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు తెలిపారు. ఈ ఘటనపై శాంతి యుత ర్యాలీ నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేనని వారు పిలుపునిచ్చారు. స్థానిక వైఎస్సార్ సెంటర్ నుంచి ర్యాలీ ఉదయం ప్రారంభమవుతోందని, జాతీయ రహదారిపై ఎస్‌టర్నింగ్ మీదుగా గుమ్ములూరు సెంటర్‌లోని పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో, సర్కిల్ పోలీస్ (సీఐ) కార్యాలయం వరకూ ప్రదర్శన నిర్వహించనున్నట్టు చెప్పారు. పోస్టర్ ఆవిష్కరణలో ఐక్యవేదిక ప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డీ గ్రేడ్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి



విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ సీతారామయ్య

ఆకివీడు: పాఠశాలల్లోని డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని మండల విద్యాశాఖ అధికారి-2 వీ.సీతారామయ్య పిలుపునిచ్చారు. మండలంలోని అజ్జమూరు గురువ గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకుని ముగ్ధులయ్యారు. పాఠశాల విద్యార్థులతో తెలుగు-ఇంగ్లీష్-లెక్కలలో పలు అంశాలపై విద్యార్థులతో మాట్లాడారు. మూడు, నాలుగు తరగతి విద్యార్థులు టోఫెల్‌లో పాల్గొని సమాధానాలు చెప్పిన తీరును ప్రధానోపాధ్యాయుడు ఆర్వీ నారాయణ ఎంఈఓ-2కు వివరించారు. డీ గ్రేడ్ విద్యార్థులను బీ గ్రేడ్‌లోకి తీసుకువచ్చినందుకు హెచ్ఎం నారాయణను ఎంఈఓ-2 సీతారామయ్య అభినందించారు.

మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాలి



సీఎస్ఎన్ కళాశాలలో మాట్లాడుతున్న ప్రభావతి

సాక్షి, భీమవరం: మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి అన్నారు. హింసపై మహిళల పోరుయాత్రలో భాగంగా శుక్రవారం భీమవరం సీఎస్ఎన్ విద్యాసంస్థల్లో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉన్నాయని హింసను అరికట్టే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర నాయకురాండ్రు స్వరూపరాణి, పి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన సదస్సు



ఏలూరుపాడు హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సత్యనారాయణ

కాళ్ల: ఏలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు భీమవరం డీఎస్పీ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆకివీడు సీఐ కేవీవీ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినీ, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. యుక్త వయసులో ఉన్న పిల్లలు తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు.18 ఏళ్ల లోపు కిశోర బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవాలని బాలికలకు తెలియచేశారు. మహిళలకు రక్షణ కవచంగా ఉన్న చట్టాలు, సైబర్ క్రైమ్, దిశ యాప్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల ఎస్సై ఏజీఎస్ మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తల్లీబిడ్డల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం



అయిభీమవరంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం

ఆకివీడు: తల్లీబిడ్డల సంరక్షణతోనే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని భావించి ప్రభుత్వం పౌష్టికాహారం అందజేస్తుందని మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు గాలి సామ్రాజ్యం చెప్పారు. మండలంలోని అయిభీమవరంలోని సచివాలయంలో శుక్రవారం బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధితో పాటు వారి ఆరోగ్యం పట్లకూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. పోతపాలు వల్ల అనారోగ్యం తెస్తుందని సామ్రాజ్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంగడాల సూర్యభవానీ పాల్గొన్నారు.

పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పాలకోడేరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సదుపాయాలను గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని ఏఎన్ఎంలు ధనలక్ష్మి, ఉషారాణి, ఎంఎల్‌హెచ్ సునంద కోరారు. శుక్రవారం వారు మోగల్లులోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేసారు. చిన్నారులకు పోషకాహారం పంపిణీపై ఆరా తీశారు. గర్భిణులు బాలింతలకు, ప్రభుత్వం అందించే పోషకాహారం కిట్ల పంపిణీని పరిశీలించారు. అంగన్‌వాడీ టీచర్లు నాగలక్ష్మి, చంద్రకుమారి, విమల, శ్రీదేవి, ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

భీమవరం అర్బన్: బాలింతలు, గర్భిణులు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకుని వ్యాధులకు దూరంగా ఉండాలని సర్పంచ్ ఇంజేటి రాజేశ్వరి అన్నారు. మండలంలోని వెంప గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బాలింతలు, గర్భిణులలకు డాక్టర్ వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇంజేటి రాజేశ్వరి మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు రక్తహీనత రాకుండా, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా పౌష్టికాహారాన్ని ఇంటి వద్దకే అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిలకపాటి కుమారి, నేతల మరియమ్మ, జున్నూరు వెంకట సుష్మ తదితరులు పాల్గొన్నారు.



వెంపలో అంగన్‌వాడీ కేంద్రంలో సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్న దృశ్యం



బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ కనకదుర్గ

జగనన్న పాలనలో తల్లీబిడ్డ సురక్షితం

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్థుల కనక దుర్గ మహంకాళి, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్ వర్మ అన్నారు. శుక్రవారం ఉండి మండల పరిషత్ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ, ఉపసర్పంచ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని వారి పేరుతోనే పథకాలు, ఇంటి స్థలాలు అందిస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. పౌష్టికాహార కిట్ల ద్వారా రాగిపిండి రెండు కేజీలు, అటుకులు కేజీ, పావు కేజీ చొప్పున చిక్కీ, బెల్లం, పెసలు, టేక్‌హోం రేషన్ కార్యక్రమం ద్వారా మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, అరలీటరు నూనె, 25 గుడ్లు, 5 లీటర్ల పాలు అందజేస్తున్నారన్నారు.వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే తల్లీబిడ్డ సురక్షితంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గిరడ రమణ,వీరమల్లు సత్యవతి, పీహెచ్ఎస్ ఎస్ హిప్సీకుమారి, ఐ విజయలక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

సమగ్రంగా ఓటర్ సర్వే



బీఎల్ఓలతో మాట్లాడుతున్న కమిషనర్ శ్యామల

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలో ఓటర్ సర్వే సమగ్రంగా జరపాలని కమిషనర్ ఎం.శ్యామల అన్నారు. స్థానిక భీమవరం మునిసిపల్ కార్యాలయంలో జరిపిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఓటర్ సర్వే సమగ్రంగా జరపాలని, కొత్త ఓటు హక్కు అర్హత ఉన్న వారిని ఎన్‌రోల్ చేయడం, ఒకే డోర్ నెంబర్లు పై ఉన్న ఓట్లను వివరాలను తనిఖీ చేసిన రిపోర్ట్ తదితర విషయాలపై సూచనలు జారీ చేశారు. ఈ విషయంలో ఎలాంటి తప్పిదం జరిగినా సంబంధిత సచివాలయ సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ఏసీపీ పి.గౌరు, రెవిన్యూ ఆఫీసర్ రంగారావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

పాలకోడేరు: మోగల్లు, పెన్నాడ అగ్రహారం గ్రామాల్లో వైద్య ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు (ఎంఎల్‌హెచ్‌పీ) ఆశా వర్కర్లు శుక్రవారం గ్రామాల్లో డ్రై డేపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ హెచ్‌పీలు వనిత మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ధనలక్ష్మి, ఉషారాణి, ఉషా సుందరి, ధనలక్ష్మి, ఆశావర్కర్లు నీలిమ, మరియమ్మ, చంటమ్మ సత్యవతి, తులసి ఉన్నారు.

ఎనలేనివి వలంటీర్ సేవలు



యండగండిలో వృద్ధురాలు సోమాలమ్మకు పింఛన్ ఇస్తున్న వలంటీర్ లక్ష్మీదుర్గ



యండగండి దివ్యాంగుడు సాంబమూర్తికి పింఛన్ అందిస్తున్న వలంటీర్ దుర్గాభవాని



యండగండిలో వృద్ధుడు బంగారయ్యకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ కవిత



ఏలూరు ఆశ్రమ హాస్పిటల్‌కి వెళ్లి రాజేశ్వరికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ మల్లుల పద్మ

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పరిపాలనకు వారధులుగా ఉన్న వలంటీర్ సేవలు వెలకట్టలేనివి. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న వారిని లబ్ధిదారులు, సాధారణ ప్రజలు కుటుంబ సభ్యుల వలె భావిస్తున్నారు. పింఛన్ అందించే సమయంలో వారి సేవలు మరింత మెచ్చుకునేలా ఉన్నాయి. మంచంపై ఉన్న రోగులు, వృద్ధులు, దివ్యాంగుల వద్దకు ఎటువంటి సంశయం లేకుండా వెళ్లి వారి వేలిముద్రలు సేకరించి వారికి పింఛన్ అందిస్తున్నారు. వారి వేలిముద్రలు కొన్నిసార్లు సమోదు కాకపోవడంతో మళ్లీ మళ్లీ వారి వేలి ముద్రలు సమోదయ్యే వరకు ప్రతిరోజు వారి దగ్గరకు రావడం వారికి పింఛన్ అందించే వరకు విసుగు లేని సేవలను వలంటీర్లు అందిస్తున్నారు. దీనిలో భాగంగా ఉండి మండలం యండగండిలో మంచంపై ఉన్న వృద్ధురాలు మితిరెడ్డి సోమాలమ్మకు వలంటీర్ పీ లక్ష్మీదుర్గ పింఛన్ అందజేయడంతో లబ్ధిదారుల కుటుంబం చాలా సంతోషించారు. అదే గ్రామంలో మంచంపైనే ఉన్న దివ్యాంగుడు మీసాల సాంబమూర్తికి వలంటీర్ కన్నా దుర్గాభవాని, మంచంపై ఉండే మరో వృద్ధుడు కొండపల్లి బంగారయ్యకు వలంటీర్ పీ కవిత పింఛన్ అందించడంతో ఆయా కుటుంబ సభ్యులు చాలా సంతోషించారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా రాష్ట్రంలో ఇలా మంచంపై ఉండే రోగులు, దివ్యాంగులు, వృద్ధులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేసారన్నారు. ఇలా పింఛన్ ఇంటికే తేవడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏలూరు వెళ్లి పింఛన్ అందజేత

పాలకోడేరు: వేంద్రకు చెందిన మల్లుల రాజేశ్వరికి జగనన్న ప్రభుత్వం వితంతు పింఛను మంజూరు చేసింది. ఆమె అనారోగ్యం కారణంగా ఇటీవల ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ మల్లుల పద్మ ఏలూరు ఆశ్రమ ఆస్పత్రికి వెళ్లి రాజేశ్వరికి పింఛన్ సొమ్ము అందజేయడంతో ఆమె ఆనందానికి అవధుల్లేవు. అందుబాటులో లేకపోవడంతో పింఛను ఆగిపోతుందని ఆందోళన చెందనని ఈ విషయం తెలుసుకుని వచ్చి పింఛను అందించిన వలంటీర్ సేవలను ఆమె కొనియాడారు.

ఏలూరు వెళ్లి పింఛన్ అందజేసిన వలంటీర్



ఏలూరు ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న దృశ్యం

కాళ్ల: ఎంత దూరమైనా వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు వలంటీర్లు ఎప్పుడు ముందుంటున్నారు. ఏలూరుపాడు గ్రామానికి చెందిన బట్టు సూర్య నారాయణ, ఏలూరు వంకాయ గూడెం క్యాన్సర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి ఈనెల పెన్షన్ అందించేందుకు హాస్పిటల్‌కి వెళ్లేందుకు డీఎల్పీఓ కొండలరావు అనుమతితో వెల్ఫేర్ అసిస్టెంట్ అంగర వి ఏడుకొండలు, వలంటీర్లు గాయత్రి, దివ్య, ప్రసాద్లు శుక్రవారం వెళ్లారు. ఆసుపత్రిలో లబ్ధిదారులకు పింఛను అందజేశారు. దీంతో సూర్యనారాయణ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ వలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారని డీఎల్పీఓ తెలిపారు.

పాఠశాల ఆవరణలో విషపూరిత మొక్కలు తొలగింపు



స్థానిక జెడ్పీ హైస్కూల్లో విషపూరిత మొక్కలను తొలగించిన దృశ్యం

ఆకివీడు: ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యం అందజేసే మొక్కలకన్నా విద్యార్థుల్ని అనారోగ్యం పాలు చేస్తున్న మొక్కలు పాఠశాల ప్రాంగణాల్లో పెరగడం ఇబ్బందికరమని పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు వాపోతున్నారు. దీంతో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న కోనోకార్పస్ మొక్కల్ని శుక్రవారం తొలగింపు చర్యలు చేపట్టారు. పచ్చదనంతో అందంగా కనిపించే ఈ మొక్క నిలువెత్తూ విషపూరితమైనదని శాస్త్రవేత్తలు చెబుతున్నారని పాఠశాల ఉపాధ్యాయులు నాజర్, రామశాస్త్రి, వెంకటేశ్వరరావు చెప్పారు. పర్యావరణానికి హాని కల్గిస్తున్న ఈ మొక్క సౌత్ ఆఫ్రికా నుంచి వచ్చిందని తెలిపారు. ఈ మొక్క నుంచి వెలువడుతున్న పుప్పొడి రేణువులు విద్యార్థుల కళ్లల్లోకి వస్తున్నాయని చెప్పారు. మొక్క నుంచి వచ్చే గాలి దుర్వాసనతో ఉంటుందని విద్యార్థులు తెలిపారని చెప్పారు. ఈ మొక్కల వల్ల ఆస్తమా, దగ్గు, చర్మ వ్యాధులకు వ్యాపిస్తాయని వివరించారు. ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందజేసే బొగడ మొక్కల్ని నాటనున్నట్లు వారు వివరించారు.

దళిత వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలు



సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు

సాక్షి, భీమవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘాలు సిద్ధగా ఉన్నాయని పలువురు నాయకులు ఉద్ఘాటించారు. శుక్రవారం భీమవరం యూటీఎఫ్ కార్యాలయంలో కేవీపీఎస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత, ప్రజా సంఘాలు, వామపక్షాల జిల్లాస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కె.క్రాంతి బాబు, జక్కంశెట్టి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తన మతోన్మాద ఎజెండాను వేగంగా అమలు చేస్తుందని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మత ఘర్షణలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు. దళిత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్‌కుమార్, ఏపీ జేఏసీ కో చైర్మన్ దుండి అశోక్, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సన్నేటి పుష్పరాజు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కళింగ లక్ష్మణ్, కేఎన్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

గొల్లవానితిప్పలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

భీమవరం అర్బన్: మండలంలోని గొల్లవానితిప్ప గ్రామంలోని కొత్తకాలనీలో రూ. 17 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డుకు సర్పంచ్ చిల్లే వెంకటేష్, ఉప సర్పంచ్ బుద్ధాల రామకృష్ణలు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో స్థానికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తున్నాయి. దీంతో సమస్యను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వెళ్లగా సీసీ రోడ్డు నిర్మాణానికి రూ. 17 లక్షలు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ ద్వారా రూ. కోటి 46 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు.. 18 ఎకరాల జగనన్న కాలనీలో రోడ్డుకు రూ. 22 లక్షలు, విద్యుత్ సరఫరాకు రూ. 30 లక్షలు, సచివాలయానికి రూ. 25 లక్షలతో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభివృద్ధి చేశారన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్తే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గంటా శ్రీనివాసరావు, ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ గుద్దటి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో జైలు శిక్ష

ఉండి: దొంగతనం కేసులో నేరం రుజువుకావడంతో ముద్దాయికి 11 నెలల జైలు శిక్షపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గతేడాది కోలమూరులో వృద్ధురాలి మెడలో బంగారు సూత్రాల తాడు దొంగిలించిన ఘటనలో నిందితుడు కృష్ణా జిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామానికి చెందిన గరికే సుబ్బరాజును అరెస్టు చేసి విచారించగా నేరం రుజువైంది. దీంతో శుక్రవారం భీమవరం సెంకడ్ అడిషినల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ధనరాజు నిందితుడికి 11 నెల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కె.గంగాధరరావు తెలిపారు.

'జంబలకిడిపంబ' సినిమాలా జనసేన, టీడీపీ తీరు

ఎమ్మెల్యే శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

సాక్షి, భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను జనసేన పార్టీ తమ పోరాటం వల్ల జరుగుతున్నాయంటూ చేసుకుంటున్న ప్రచారం ×జంబలకిడిపంబ₹ సినిమాను గుర్తు చేస్తుందని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఎద్దేవచేశారు. వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎప్పుడో శిథిలమైన తాడేరు వంతెనకు తాను 2019లో ఎమ్మెల్యే కాగానే నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేయిస్తుంటే జనసేన పోరాటం వల్లనే వంతెన నిర్మిస్తున్నారంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు పెద్దఎత్తున ఇళ్లు నిర్మిస్తూ జగనన్న కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలికసదుపాయాలు కల్పిస్తుండగా జనసేన, టీడీపీ నాయకులు ఎందుకో పురిటినొప్పులు పడుతున్నారని హేళన చేశారు. గునుపూడి లేఅవుట్‌కు సేకరించిన భూములు కొనుగోలులో అవినీతి, అక్రమాలు జరిగాయంటూ జనసేన చేసిన ఆరోపణలకు భూములు విక్రయించిన రైతులే గుడిలో దీపం ఆర్పి నిరూపించాలని సవాల్ చేస్తే కిమ్మనకుండా తోకముడిచారన్నారు. తమ కుటుంబం తాతల నాటి నుంచి దానధర్మాలు చేసింది తప్ప ఎవరి వద్ద అక్రమంగా ఆర్జించలేదని దీనిలో భాగంగానే భీమవరం పట్టణంలో ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.16 కోట్లు విలువ చేసే 4 ఎకరాల భూమిని ఇవ్వడమే గాక పూడికకు రూ.15 లక్షలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో విలువచేసే 35 సెంట్లు భూమిని ఉదారంగా ఇచ్చామని వివరించారు. అంతేగాకుండా వీరవాసరం మండలం నందమూరుగరువు గ్రామంలో ఇళ్ల స్థలాల భూమి కొనుగోలుకు రూ.15 లక్షలు తాను ఇవ్వగా రాయకుదురు గ్రామంలో భూమి కొనుగోలుకు వైఎస్సార్‌సీపీకి చెందిన వీరవాసరం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పోలిశెట్టి సత్యనారాయణ(దాసు) రూ. 20 లక్షలు విరాళంగా ఇచ్చారని ఎమ్మెల్యే శ్రీనివాస్ తెలిపారు. టీడీపీ, జనసేన నాయకులకు ప్రభుత్వం, ప్రజల నుంచి దోచుకోవడం తప్ప ఎవరికీ విరాళాలిచ్చిన దాఖలాలు లేవని అలాంటి నాయకులు అవినీతిపై తమపై ఆరోపణలు చేయడం ప్రజలంతా గ్రహిస్తున్నారన్నారు. అభివృద్ధిని చూడలేని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి జగన్‌పై అధర్మయుద్ధం చేస్తున్నారని వీరిని ప్రజలు విశ్వసించే స్థితిలో లేరన్నారు. సీఎం జగన్ అమలు చేస్తున్న పథకాలను టీడీపీ, జనసేన అధినాయకులు విమర్శిస్తునే రానున్న ఎన్నికల్లో మరింతంగా అమలు చేస్తామనడం వారి అవివేకానికి, రెండు నాలుకల ధోరణికి నిదర్శనమని ఎమ్మెల్యే శ్రీనివాస్ విమర్శించారు. సమావేశంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నర్సింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నర్సింహారావు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్, మైనార్టీ సెల్ రాష్ట్ర చైర్మన్ మేడిది జాన్సన్, వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వైఎస్సార్ సేవాదళ్ అధ్యక్షుడు చిన్నమిల్లి వెంకటరాయుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, గూడూరి ఓంకార్, కోమటి రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విష్ణు కళాశాలలో అంతర్జాతీయ సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న సూర్యనారాయణ

సాక్షి, భీమవరం: కాగ్నిటివ్ కంప్యూటింగ్ సమర్థవంతమైన వ్యాపార ప్రక్రియ, తెలివైన ఆర్థిక నిర్ణయాలు, వ్యయపొదుపులకు దారి తీస్తుందని భీమవరం విష్ణు కళాశాల డైరెక్టర్ దశిక సూర్యనారాయణ అన్నారు. కళాశాలలో శుక్రవారం హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహిస్తున్న కాగ్నిటివ్ కంప్యూటింగ్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సదస్సుకు 8 దేశాల్లోని 70 విద్యా సంస్థల నుంచి 165 పరిశోధన పత్రాలు వచ్చాయని వాటిలో 80 ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, కన్వీనర్ ప్రకాష్ పరీక్, కో కన్వీనర్ ఎస్.పద్మావతి పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

వీరవాసరం: ప్రజల ఆరోగ్యంపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ డి.ఉమామహేశ్వరరావు తెలిపారు. వీరవాసరం పిహెచ్‌సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఆశా కార్యకర్తలు సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పరిసరాలను రికార్డులను ప్రత్యేకంగా పరిశీలించారు. సమావేశంలో పీహెచ్‌సీ వైద్యులు సత్యనారాయణ రాజు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.